సర్పంచ్ పదవి గౌరవప్రదమైనది

నార్నూర్: బేతల్‌గూడలో మాజీ సర్పంచ్‌ను శాలువాతో సన్మానిస్తున్న గ్రామపెద్దలు

నార్నూర్, ఫిబ్రవరి 8 : సర్పంచ్ పదవి గౌరవప్రదమైనదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాదవ్ ప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం బేతల్‌గూడ గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ జాదవ్ సుజాత-పరమేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ ఇస్రూ, మాజీ వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బేతల్‌గూడ నూతన పంచాయతీగా ఏర్పడిందన్నారు. గ్రామాభివృద్ధికి మాజీ పాలకవర్గ సభ్యులు కీలకంగా వ్యవహరించి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో బొజ్జు పటేల్, రాథోడ్ రవీందర్, నగేశ్, బాదిరావ్, అంబరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్, ఫిబ్రవరి 8: సోనాలలో మాజీ సర్పంచ్ సదానందం, పాలకవర్గ సభ్యులను గురువారం గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గ సభ్యులు ఏనలేని కృషి చేశారని కొనియాడారు. మాజీ సర్పంచ్ సదానందం మాట్లాడుతూ పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్, ఫిబ్రవరి 8: పిప్పల్‌ధరి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రాజమణి -మహిపాల్ సర్పంచ్‌కు అంబేద్కర్ చిత్రపటం అదజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఫిబ్రవరి 8 : ముక్రా(బీ) మాజీ సర్పంచ్ అడప మారుతిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివాజీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్: మాజీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

బోథ్: పిప్పల్‌ధరి మాజీ సర్పంచ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎంపీటీసీ రాజమణి

ఇచ్చోడ: ముక్రా(బీ) మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

మెస్రం వంశీయుల తూమ్ పూజలు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 8: పవిత్ర గంగాజలంతో మర్రిచెట్ల వద్ద కుటుంబ సమేతంగా బస చేస్తున్న మెస్రం వంశీయులు బుధవారం రాత్రి సంప్రదాయ ప్రకారం 103 మంది పేరిట తూమ్ పూజలు నిర్వహించారు. మెస్రం వంశీయులలో మృతి చెందిన వారి పేరిట ప్రతి సంవత్సరం నాగోబా జాతర సందర్భంగా తూమ్ పూజలు చేస్తేనే వారికి దైవ సన్నిధిలో మోక్షం కలుగుతుందని నమ్మకం. అనంతరం మర్రిచెట్లకు కొద్ది దూరంలో అర్ధరాత్రి పతి భగవాన్ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మెస్రం వంశీయులు సంప్రదాయ ప్రకారం సామూహికంగా వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. మర్రిచెట్ల నుంచే నాగోబాకు ప్రత్యేక పూజలు చేస్తూ నైవేద్యాలను సమర్పించి దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ పటేల్, బాజీరావ్ పటేల్, లింబారావ్ పటేల్, హనుమంత్‌రావ్, దాదేరావ్, నాగోబా పేన్ కొత్వాల్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న మెస్రం వంశీయులు

సీసీ కెమెరాల ఏర్పాటు

నాగోబా జాతర పురస్కరించుకొని ఆలయ ప్రాంతంతో పాటు దర్బార్‌హాల్, గోవాడ్, తైబజార్, మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా నిఘా కోసం సీసీ కెమెరాలను అమర్చారు. బందోబస్తుకు వచ్చిన పోలీసులు విశ్రాంతి పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. దర్బార్‌హాల్ ఎదుట స్టాల్స్ పెట్టారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రజలు తరలివచ్చి నాగోబా ఆలయంలో పూజలు చేసి నాగోబాను దర్శించుకుంటున్నారు.

నాగోబా జాతరకు పటిష్ట బందోబస్తు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 8 : నాగోబా జాతరకు పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. గురువారం రాత్రి నాగోబా దర్బార్ హాల్‌లో పోలీస్ అధికారులతో పాటు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మార్గదర్శనం చేసి విధివిధానాలపై ఓ చిన్న బుక్లెట్‌ను తయారు చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజల పట్ల మంచిగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన స్థలాల్లో విధులు నిర్వహించాలని సూచించారు. జాతరలో 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా మధ్యలో, మూడు కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలు పర్యవేక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

కుష్టు వ్యాధిపై అపోహలు వద్దు

నార్నూర్, ఫిబ్రవరి 8 : కుష్టు వ్యాధిపై సమాజంలో అపోహలు ఉండవద్దని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో వైద్య సిబ్బంది గురువారం కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధి నివారణకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ పవార్ వనిత, సూపర్‌వైజర్ సీహెచ్ ఈశ్వర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ట్రైనీ ఎఫ్ఎస్‌వోల పర్యటన

బోథ్, ఫిబ్రవరి 8 : బోథ్ అటవీ రేంజ్ పరిధిలోని పలు ప్రాంతాలను ట్రైనీ ఎఫ్ఎస్‌వోలు గురువారం సందర్శించారు. హైదరాబాద్‌లోని శిక్షణ అకాడమీ నుంచి క్షేత్రస్థాయిలో పర్యటన కోసం వారు శిక్షణలో భాగంగా ఇక్కడికి వచ్చారు. మొదట పొచ్చర జలపాతం వద్ద ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించారు. అక్కడ మొక్కల పెంపకం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోథ్ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి ప్రణయ్ ఎఫ్ఎస్‌వో విధుల గురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అకాడమీ ఏసీఎఫ్ కవిత భాను, డిప్యూటీ రేంజ్ అధికారి ప్రమోద్ పాల్గొన్నారు.

ట్రైనీ ఎఫ్ఎస్‌వోలతో మాట్లాడుతున్న ఎఫ్ఆర్‌వో ప్రణయ్

గృహజ్యోతి పథకంపై సర్వే

గుడిహత్నూర్, ఫిబ్రవరి 8 : గృహజ్యోతి పథకంలో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలుకు అర్హులను గుర్తించేందుకు గురువారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఏవో ప్రతాప్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లు తీయడానికి వచ్చిన వారికి రేషన్‌కార్డు నంబర్, ఆధార్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రసీదు చూపాలని సూచించారు. ఈ నెల వరకు బకాయి ఉన్న బిల్లులను చెల్లిస్తే ఆ కుటుంబానికే గృహజ్యోతి పథకం వర్తిస్తుందన్నారు. ఇంటింటి సర్వేలో ఏఈ గౌతమ్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు అందుబాటులో ఉంచాలి

భీంపూర్, ఫిబ్రవరి 8 : భీంపూర్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల గృహ వినియోగదారులు గృహజ్యోతి పథకం కోసం వివరాలు అందుబాటులో ఉంచాలని ఏఈ శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. గ్రామాల్లో రైతులు, ఇతర ఉపాధుల వారు పనులకు వెళ్లిన ఇంట్లో తమ మీటర్ల వద్ద ఆధార్, తెల్లరేషన్‌కార్డు , ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తు ప్రతాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెల్ నంబర్ ఉండాలని అయితేనే వారికి సకాలంలో పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు.

అభినవ్ సద్ధార్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాథోడ్ రమేశ్

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 8 : అభినవ్ సద్ధార్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాథోడ్ రమేశ్ అన్నారు. గురువారం సిరికొండ మండలం కోసుగూడ గ్రామంలో అభినవ్ సద్ధార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలను ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్య దానం గొప్పదన్నారు. సమాజంలో సాధ్యమైనంత వరకు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సద్ధార్ ఫౌండేషన్ ద్వారా నూతన పాఠశాలను నిర్మించడం అభినందనీయమని అన్నారు. అనంతరం సినీ ప్రముఖుడు అభినవ్ సద్ధార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, ఇచ్చోడ ఏఈ కైలాస్, రాయిగూడ కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ ప్రకాశ్, ఎస్ఆర్‌పీ నరేందర్, మాజీ సర్పంచ్‌లు పెంటన్న, బషీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 8 : ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వేలైన్ మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు కేటాయించాలని రైల్వే సాధన కమిటీ చైర్మన్ కాశావేణి నారాయణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వమే వందశాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో పని చేస్తున్న కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ శ్రమ దోపిడికి పాల్పడుతున్నాడని మెడికల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు దేవేందర్ ఆరోపించారు. గురువారం రిమ్స్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకు రాలేని భక్తులకు నూతన సేవలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : మేడారం జాతరకు రాలేని భక్తుల కోసం ప్రభుత్వం నూతన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆదిలాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో కిలో బెల్లం రూ.60 చొప్పున చెల్లిస్తే మొక్కులు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. దగ్గరలోని మీ సేవ కేంద్రాలు, టీఎస్ పోలియో, పోస్టల్ శాఖల ద్వారా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

CHANGE OF NAME

★I, SALLA VAISHNAVI, W/o. Salla Naresh, R/o. 14-126/6-19/A/1, Green City, Rangampet, Mancherial, TS. Changed My Name as SALLA VISHNAVI, W/o. Salla Naresh.
NT-311089

★I, ODDI SARITHA, D/o. Oddi Lingaiah, R/o. 14-126/6-19/A/1, Green City, Rangampet, Mancherial, TS. Changed My Name as SALLA VISHNAVI, W/o. Salla Naresh.
NT-311089

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి 8 : కేరళ రాష్ట్రంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాలు పడుతుందని సీపీఎం నాయకుడు లంక రాఘవులు ఆరోపించారు. గురువారం కేంద్రం తీరును నిరసిస్తూ ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆశలత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, నాయకులు అగ్గిమల్ల స్వామి, అనిల్, ఆశన్న పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 8 : మండల కేంద్రం నుంచి జాతర్ల వైపు వెళ్లే మార్గంలో నిర్మించిన వంతెన సమీపంలో రెండు ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎంపీ నగేశ్ ఆర్అండ్‌బీ ఎస్సీ రాజేందర్ నాయక్‌కు సూచించారు. గురువారం మండలంలోని పలు ఆర్అండ్‌బీ రోడ్లను పరిశీలించడానికి వచ్చిన ఎస్సీ రాజేందర్ నాయక్‌ను మాజీ ఎంపీ నగేశ్ కలిశారు. బజార్‌హత్నూర్ నుంచి ఇచ్చోడ వెళ్లే మార్గంలోని కడెంవాగు వంతెన వద్ద, బజార్‌హత్నూర్ నుంచి సోనాల వెళ్లే మార్గంలోని ప్రభుత్వ కళాశాల వద్ద ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. దీంతో ఆర్అండ్‌బీ ఎస్సీ సానుకూలంగా స్పందించి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు రమణ, నందు, రాజేశ్వర్, కొత్త శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్‌బీ ఎస్సీతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ నగేశ్

కరపత్రాలు విడుదల

మహాశివరాత్రి పురస్కరించుకొని జాతర్ల గ్రామంలోని నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన నిర్వహించే అంతర్రాష్ట్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ గోడం నగేశ్ పిలుపునిచ్చారు.గురువారం జాతర్ల గ్రామంలో నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులతో కలిసి క్రీడాపోటీలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వర్, నవజ్యోతి యూత్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మణ్, సభ్యులు సతీశ్, పటేల్, నాయకులు గణేశ్, నందు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 8 : బెస్ట్ అవైలబుల్ పథకంలో 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ఇంగ్లిష్ మీడియం గల ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు దరఖాస్తు చేసుకోవాలని డీఎస్సీడీవో భగత్ సునీతా కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం ద్వారా రెసిడెన్షియల్ విద్యార్థులకు ఉచిత హాస్టల్ ,భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ట్యూషన్ ఫీజు కలిపి ప్రతి విద్యార్థికి రూ.42వేలు చొప్పున ఉపకారవేతనం చెల్లించబడుతుందని పేర్కొన్నారు. అలాగే నాన్ రెసిడెన్షియల్ (డే స్కాలర్)లో ఎంపికైన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలకు గాను ప్రతి విద్యార్థికి రూ.28వేలు చొప్పున ఉపకారవేతనం చెల్లించబడుతుందని తెలిపారు. దరఖాస్తు పత్రాలను ఈ నెల 8 నుంచి 20వ తేదీ వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో స్వీకరించబడుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 9440628538ను సంప్రదించాలని సూచించారు.

ఐటీడీఏలకు నిధులు కేటాయించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : ఆదివాసులు కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలోని ఆదివాసీ ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో నంబర్ 3 పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతంలోని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ఐటీడీఏలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

తాంసి, ఫిబ్రవరి 8 : విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత సూచించారు. గురువారం గోట్కూరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 8 : లక్కారం గ్రామంలోని ఆలీ గుట్ట యూత్ సభ్యులకు గురువారం సామాజిక కార్యకర్త జాదవ్ రవి క్రికెట్ కిట్, వాలీబాల్ అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఎదులాపురం, ఫిబ్రవరి 8 : ఆదిలాబాద్ పట్టణం చిలుకూరిల క్ష్మీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండార్ స్పెషలిస్ట్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళల చట్టాలు, గృహహింస, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, బాల్యవివాహాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిల్, అంగన్‌వాడీ టీచర్, గర్భిణులు, బాలింతలు, పాల్గొన్నారు.

లేకర్‌వాడలో కొట్టం దగ్ధం

జైనథ్, ఫిబ్రవరి 8 : లేకర్‌వాడ గ్రామానికి చెందిన జక్కుల బాపన్న కొట్టం దగ్ధమైంది. బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఒకేసారి మంటలు చెలరేగడంతో కొట్టంలో ఉన్న వ్యవసాయ పనిముట్లతో పాటు విలువైన అరక సామాన్లు కాలి బూడిదయ్యాయి. ఇందులో 30 వ్యవసాయ సాగు నీరందించే పైపులు, మూడు డ్రమ్ములు, రెండు స్ప్రే పైపులు, పది స్పింకర్లు, దులాలు, వాసాలు మొత్తం కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. సుమారుగా రూ.లక్షకు పైగా ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. గురువారం రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

అడవి పందులతో పంటకు నష్టం

బోథ్, ఫిబ్రవరి 8 : సోనాల గ్రామ పంచాయతీ పరిధిలోని పార్డి(కే) గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మెస్రం భూమన్న పొలంలో నాలుగెకరాలు శనగ సాగు చేస్తున్నాడు. బుధవారం రాత్రి అడవి పందులు ఎకరం శనగ పంటను నాశనం చేశాయి. నష్టపోయిన పంటకు ఫారెస్ట్ అధికారులు పరిహారం ఇప్పించాలని బాధిత రైతు కోరుతున్నాడు.

అక్రమంగా కలప రవాణా చేస్తున్న వ్యక్తి రిమాండ్

బోథ్, ఫిబ్రవరి 8 : ధన్నూర్(బీ) గ్రామ సమీపంలో బుధవారం రాత్రి ఎడ్ల బండిపై రెండు టేకు కలప దుంగలను అక్రమ రవాణా చేస్తున్న నాగపూర్‌కు చెందిన ఆడె సాకారంను అటవీ శాఖ గస్తీలో పట్టుకొని కలపను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. 14 రోజుల రిమాండ్‌లో ఆదిలాబాద్ జైలుకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసులో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ.9800 ఉంటుందని తెలిపారు. ఈ కేసులో డీఆర్‌వో ప్రమోద్, ఎఫ్‌బీవో మహేశ్, అటవీ సిబ్బంది జాబీర్, రామకృష్ణ, శంభు, శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ఫిబ్రవరి 8 : ఘన్నూర్ గ్రామానికి చెందిన భగవాన్ దాస్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎంపీ నగేశ్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గడ్డం భీంరెడ్డి, శంకర్, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్, విష్ణు, నానం రమణ ఉన్నారు.

ప్రజాపాలన ధ్రువీకరణ ప్రక్రియ పరిశీలన

ప్రజాపాలన ధ్రువీకరణ ప్రక్రియ పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 8 : ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం తలమడుగు మండలం భరంపూర్ గ్రామంలో మహాలక్ష్మి పథకంలో రూ.500 వంట గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే బృందాలు ఈ నెల 10వ తేదీ వరకు గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ప్రధానంగా దరఖాస్తుల్లో గ్యాస్ ఏజెన్సీ పేరు, రేషన్ కార్డు నంబర్ వంటి వివరాలను సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకూడదనే రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేయుటకు ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని, ఈ యాప్ సహాయంతో వివరాలు సరి చేయడం జరుగుతుందని తెలిపారు. తప్పిదాలను సరి చేసేందుకు మండలాల పరిధిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు అధికారుల నేతృత్వంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో మహాలక్ష్మి పథకం వెరిఫికేషన్ ప్రక్రియను, గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, అధికారులు పాల్గొన్నారు.

ఆది మహోత్సవానికి మండల కళాకారులకు ఆహ్వానం

ఢిల్లీకి చేరుకున్న మండల కళాకారులు

ఇచ్చోడ, ఫిబ్రవరి 8 : ఢిల్లీలో నిర్వహించనున్న ఆది మహోత్సవం కార్యక్రమానికి శుక్రవారం ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ డెంసా గుస్సాడీ బృందం ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా కా